ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
ఎడిటర్: నాగేంద్ర సంపుటి : 01 । సంచిక : 258 । హైదరాబాద్ 20-12 - 2024 పేజీలు : 4 । వెల రూ.6/-




# అమరావతి పనులకు గ్రీన్ సిగ్నల్

## ఏపీ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు

- ఎన్టీరంగా వర్సిటీకి 50 ఎకరాల భూమి
- జూనియర్ కాలేజీల్లోనూ మధ్యాహ్న భోజనం
- పోలవరం ప్రాజెక్టు కోసం కొత్త టెండర్లు
- ధాన్యం కొనుగోలుకు మరో ?1000 కోట్ల సాయం
- మంత్రి మండలి భేటీలో 21 అంశాలపై చర్చ

కొన్ని కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన కేబినెట్

వెలగపూడి : అమరావతి పనులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 21 అంశాలతో కూడాన ఏజెండాపై ఈ భేటీలో చర్చించి.. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.



## సాలూరులో పర్యటించనున్న పవన్ కల్యాణ్

అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయిలో పర్యటనకు సిద్ధం అయ్యారు.. రేపు పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటించబోతున్నారు. రేపు ఉదయం 9.30 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్న పవన్ కల్యాణ్.. విశాఖ నుంచి రోడ్డు మార్గంలో సాలూరు చేరుకుంటారు..

## తిరుమల విజన్ : 2047: కన్సల్టెంట్లకు ఆహ్వానం





## కష్టపడితే విజయం మీ సొంతం.. విద్యార్థులతో నారా భువనేశ్వరి

విజన్ తో ముందుకెళితే
అద్భుతాలు సృష్టించవచ్చు
ఐటీ రంగంలోనూ
మహిళలు రాణించడం సంతోషకరం
నిత్యం ప్రజల గురించి ఆలోచించే చంద్రబాబే
నాకు స్ఫూర్తి
కుప్పం డిగ్రీ కాలేజీ విద్యార్థులతో నారా
భువనేశ్వరి ముఖాముఖి

కుప్పం, డిసెంబర్ 19:
పట్టుదల, దృఢ సంకల్పం ఉంటే విజయం మన సొంతమవుతుందని, ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడితే ఏదైనా సాధించవచ్చని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మన దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందన్నారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో గురువారం ముఖాముఖి నిర్వహించారు.



## అమిత్ షా వ్యాఖ్యలు..

# కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. అమిత్ షాకు వ్యతిరేకంగా రాజ్యసభలో ప్రివిలేజ్ మోషన్ ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. రూల్ 188 కింద దీనిని రాజ్యసభలో ప్రవేశపెట్టాలని నోటీసు ఇచ్చినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు, ఎంపీ మల్లిఖార్జున్ కర్గే వెల్లడించారు.

అయితే ఇదే అంశంపై అమిత్ షాకు వ్యతిరేకంగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ డెబ్రిక్ ఒబెరాయి బుధవారం ఇదే ప్రివిలేజ్ మోషన్ పై సభలో నోటిసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అమిత్ షా కించపరిచడంతోపాటు ప్రతిపక్షాలను తక్కువ చేసే విధంగా వ్యవహరించారని ఈ నోటీసుల్లో ఆరోపించారు.

## అమరావతి పనులకు చంద్రబాబు మంత్రి వర్గం గ్రీన్ సిగ్నల్

ఏపీ కేబినెట్‌లో పలు కీలక
నిర్ణయాలు ఎన్టీరంగా వర్సిటీకి 50 ఎకరాల భూమి
జూనియర్ కాలేజీల్లోనూ మధ్యాహ్న భోజనం
పోలవరం ప్రాజెక్టు కోసం కొత్త టెండర్లు
ధాన్యం కొనుగోలుకు మరో ?1000 కోట్ల సాయం
మంత్రి మండలి భేటీలో 21 అంశాలపై చర్చ
కొన్ని కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన కేబినెట్

వెలగపూడి : అమరావతి పనులకు ఏపీ కేబినేట్ ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 21 అంశాలతో కూడాన ఏజెండాపై ఈ భేటీలో చర్చించి.. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి రాజధానిలో మొత్తం 20 ఇంజనీరింగ్ పనులకు ?8821 కోట్లు పరిపాలన అనుమతులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అమరావతిలో 25 ఇంజినీరింగ్ పనులు చేపట్టేందుకు ?24,316 కోట్లు మంజూరుకు ప్రతిపాదనకు ఆమోదించారు. 176 పనుల మంజూరు కేడర్ స్ట్రెంత్‌ను నూతనంగా ఏర్పాడిన 12 నగర పంచాయతీలు మున్సిపాలిటీలకు బదిలీకి కేబినెట్‌లో ఆమోదించారు. జల్ జీవన్ మిషన్?లో కొన్ని పనులను రద్దుచేసి తిరిగి మోడిపై చేసిన అయిదు పనులకు రీ టెండర్ పిలిచేందుకు, అగ్రిమెంటు గడువు పొడిగించేందుకు కేబినెట్‌లో ఆమోదించారు.

**ఆమోదిత కీలక బిల్లులివే..**

ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు 14 పోస్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేందుకు కేబినెట్? అనుమతిచ్చింది. అమరావతి అభివృద్ధికి హడ్కో నుంచి ?11 వేల కోట్లు కేఎఫ్ డబ్ల్యు నుంచి ?16 వేల కోట్లు రుణం తీసుకోవడానికి ఆమోదం తెలిపింది. ఏపీ రీసర్వే ప్రాజెక్టుకు సంబంధించి గ్రామ కంఠం భూముల సర్వే కోసం తీసుకున్న 679 సూపర్ న్యుమరి డిప్యూటీ తహసీల్దార్‌లను మరో రెండేళ్లు కొనసాగించేందుకు మంత్రి మండలి ఆమోదించింది. ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్ర ఏర్పాటుకు 50 ఎకరాల 20 సెంట్లు భూమికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

స్టాంప్ డ్యూటీ మినహాయింపు..

%ఎంప్లాయీ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌కు కర్నూలు రూరల్ మండలంలో బి టాంద్రపాడు గ్రామంలో కేటాయిస్తూ చేసిన ప్రతిపాదనకు కేబినెట్‌లో ఆమోదించారు. వరద బాధితులకు స్టాంప్ డ్యూటీ మినహాయింపులకు ఆమోదం తెలిపారు. ధాన్యం కొనుగోలుకు ఏపీ మార్క్‌ఫెడ్‌కు అదనంగా మరో ?1000 కోట్లు రుణం జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ నుంచి తీసుకొని పౌరసరఫరాల శాఖకు బదిలీ చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

పోలవరం కోసం కొత్త టెండర్లు..

పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ పనులకు ఒప్పందం ఇప్పటికే గడువు ముగిసినందున టెండర్లు పిలవడానికి కేబినెట్ అనుమతి ఇచ్చింది. క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఎన్టీపీసీ, ఎన్ఆర్ఈడీసీఏపీ జాయింట్ వెంచర్ ప్రతిపాదనకు కేబినెట్లో ఆమోదం తెలిపారు. ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీ మోడల్ స్కూలు, ఏపీ రెసిడెన్షియల్ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కింద పాఠ్యపుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్, నోట్ బుక్కులు, ప్రాక్టికల్ రికార్డుల కోసం 32,45,88,679 రూపాయల కోసం కేబినెట్‌లో పరిపాలనా అనుమతి మంజూరు చేశారు. 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ డిసెంబర్ 2024 నుంచి మధ్యాహ్న భోజనం అమలుకు నిధులు కేటాయింపునకు పరిపాలన అనుమతి మంజూరు చేశారు.

## సాలూరులో పర్యటించనున్న పవన్ కల్యాణ్

అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయిలో పర్యటనకు సిద్ధం అయ్యారు.. రేపు పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటించబోతున్నారు. రేపు ఉదయం 9.30 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్న పవన్ కల్యాణ్.. విశాఖ నుంచి రోడ్డు మార్గంలో సాలూరు చేరుకుంటారు.. ఉదయం 11.30 గంటలకు సాలూరు డిగ్రీ కాలేజ్ వద్ద ఏర్పాటు చేసిన బసకు చేరుకుంటారు.. సాలూరు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.30 గంటలకు మక్కువ మండలం బాగుజోల చేరుకుంటారు%ూ% అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శిస్తారు. ఆ తర్వాత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు పవన్ కల్యాణ్.. అనంతరం అక్కడ గిగిజనులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారు.. ఆ కార్యక్రమాలను ముగించుకొని తిరిగి సాయంత్రానికి విశాఖ చేరుకుంటారు.



### అంబేద్కర్ కు అవమానం

## చంద్రబాబుకు కేజ్రీవాల్ లేఖ

న్యూడిల్లీ, : దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ ఆంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. దీంతో అమిత్ షా.. ప్రజలకు క్షమాపణలు చెప్పాలని.. అలాగే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు నిరసనలు, ఆందోళనలు, ధర్నాలు, పాదయాత్రలు సైతం చేపట్టాయి.ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా ఎన్డీయే మిత్ర పక్షాలైన తెలుగుదేశం పార్టీ, జనతాదళ్ (యునైటెడ్) అధినేతలకు ఆయన సూటిగా ప్రశ్నను సంధించారు. దేశ ప్రజలు గౌరవనీయులైన నితీష్ జీ, చంద్రబాబు నాయుడు జీని అడగాలనుకుంటున్నారు %-% "అమిత్ షా జీ చేసిన బాబా సాహెబ్‌ను అవమానించడాన్ని మీరు సమర్థిస్తారా?" అంటూ ఎక్స్ తన ఖాతా వేదికగా వారిరువురిని మాజీ సీఎం కేజ్రీవాల్ హిందీలో ప్రశ్నించారు.

అలాగే చంద్రబాబు కు పలు విషయాలను ప్రస్తావిస్తూ బహిరంగ లేఖ రాశారు.. అమిత్ షా ఇప్పటి వరకు తన వ్యాఖ్యాలపై క్షమాపణలు చెప్పలేదన్నారు .. దీనిపై మీ స్పందన ఏమిటో చెప్పాలని చంద్రబాబును కోరారు.. ప్రధాని మోదీ సైతం అమిత్ షా నే సమర్థిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ విషయంలో మీరు లోతుగా ఆలోచించాలని ప్రజలు కోరుతున్నారని వెల్లడించారు.. ఈ ఘటనపై మీ స్పందన తెలియజేయాలని ఎపి సిఎం ను కేజ్రీవాల్ కోరారు..

## కష్టపడితే విజయం మీ సొంతం.. విద్యార్థులతో నారా భువనేశ్వరి

**విజన్ తో ముందుకెళితే**
**అద్భుతాలు సృష్టించవచ్చు**
**ఐటీ రంగంలోనూ మహిళలు**
**రాణించడం సంతోషకరం**
**నిత్యం ప్రజల గురించి ఆలోచించే**
**చంద్రబాబే నాకు స్ఫూర్తి**
**కుప్పం డిగ్రీ కాలేజీ విద్యార్థులతో**
**నారా భువనేశ్వరి ముఖాముఖి**



కుప్పం, డిసెంబర్ 19:

పట్టుదల, దృఢ సంకల్పం ఉంటే విజయం మన సొంతమవు తుందని, ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడితే ఏదైనా సాధించవచ్చని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మన దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందన్నారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో గురువారం ముఖాముఖి నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు.విద్యార్థులను చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయని ఆమె తెలిపారు. విద్యార్థులను చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి. నేనూ మీలాగే సరదాగా గడిపాను. కాలేజ్ డేస్ లైఫ్ అంతా గుర్తుంటాయి. నేను చదువుకుంటూ ఉండగా 19 ఏళ్లకే పెళ్లి చేశారు. నాకు ఆ వయసులో ఏమీ తెలీదు. నా భర్త చంద్రబాబు నాయుడు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఒక చాలెంజ్ గా తీసుకుని పనిచేశాను. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థానాలకు వెళ్లాలని కోరారు. ఆటపాటలే కాదు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. విజయం ఊరికే ఏమీ రాదని కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదన్నారు. ఎంత హార్డ్ వర్క్ చేస్తే అంత ఉన్నత స్థానాలకు మనం చేరుకోగలమన్నారు.

విజయానికి షార్ట్ కట్ లేదని, విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చునని ఆమె అన్నారు. నేను నా కుమారుడు లోకేష్ కి కూడా అదే చెప్పేదాన్ని అని తెలిపారు. అదేవిధంగా అన్ని రంగాల్లోనూ మహిళలదే హవా అని, ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లని, తర్వాత పరిస్థితులు మారాయని, అన్ని రంగాల్లోనూ మహిళలు ముందున్నారని ఆమె పేర్కొన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ఐటీ రంగంలో కూడా మహిళలు అద్భుతంగా రాణిస్తున్నారని, మగవారితో సమానంగా ప్రతిభ కనబరుస్తున్న విషయం గుర్తు చేశారు.

**కుప్పం అభివృద్ధి మా బాధ్యత..**

చంద్రబాబు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారు. ప్రజలకు సేవ చేయాలని తపిస్తారని, ఇప్పుడు స్వర్ణాంధ్ర-విజన్ 2047 లక్ష్యంతో ముందుకెళుతున్నారని నారా భువనేశ్వరి తెలిపారు. పేదరికం లేని సమాజమే ఆయన లక్ష్యమని చంద్రబాబు ను సొంత బిడ్డగా భావిస్తూ ఆయనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం మేము తీర్చుకోలేమని ఆమె తెలిపారు. రాబోయే ఐదేళ్లలో కుప్పంను అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మాటిస్తున్నానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కుప్పం డిగ్రీ కాలేజీ ఆవరణలో ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని భువనేశ్వరి హామీ ఇచ్చారు. అనంతరం కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ శ్రీకాంత్, సహా పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు



## చిత్తూరు పోలీసులకు ఏబీసీడీ అవార్డు

అవార్డును అందుకుంటున్న ఎస్పీ మణికంఠ తదితరులు

చిత్తూరు అర్బన్, డిసెంబరు 18 :

నేర పరిశోధనలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి పోలీసుశాఖ ఇచ్చే ప్రతిష్టాత్మక ఏబీసీడీ అవార్డును చిత్తూరు జిల్లా పోలీసులు సాధించారు. ఈ ఏడాది జూలై 7న ఏటీఎంను పగులగొట్టి నగదును ఎత్తుకెళ్లిన అంతర్రాష్ట్ర దొంగలముఠాను సకాలంలో సాంకేతికతను వినియోగించి అరెస్టు చేశారు. ఇందుకుగాను చిత్తూరు సబ్ డివిజనల్, వెస్ట్ సర్కిల్ పోలీసుల కృషిని గుర్తిస్తూ ప్రభుత్వం మొదటి బహుమతి కింద రూ. లక్షను ప్రదానం చేశారు.విజయవాడలోని డీజీపీ కార్యాలయంలో డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావుల చేతులమీదుగా అడిషనల్ డీజీపీ రవిశంకర్, లా అండ్ ఆర్డర్ ఐజీ శ్రీకాంత్ సమక్షంలో ఎస్పీ మణికంఠ చందోలు, గత వెస్ట్ సర్కిల్ సీఐ రవిశంకర్‌రెడ్డి, టెక్నికల్ టీం సభ్యులు దేవరాజులు, గోపి, నవీన్‌లకు ఈ అవార్డును స్వీకరించారు.మూడునెలలకోసారి ఏబీసీడీ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది.

# తిరుమల విజన్ : 2047: కన్సల్టెంట్లకు ఆహ్వానం

తిరుమల :"స్వర్ణాంధ్ర విజన్ : 2047 కి అనుగుణంగా తిరుమలలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించే వ్యూహాత్మక ప్రణాళికతో "తిరుమల విజన్ %-% 2047" ను టీటీడీ ప్రారంభించింది. ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రఖ్యాత ఏజెన్సీలను ఆహ్వానిస్తూ ప్రతిపాదనల కోసం ఆర్ఎఫ్‌పీని విడుదల చేసింది.టీటీడీ బోర్డు నిర్ణయంఇటీవల తిరుమలలో జరిగిన సమావేశంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించాలని టీటీడీ బోర్డు తీర్మానం చేసింది.

ఏపీ సీఎం చంద్రబాబు విజన్‌తిరుమల అభివృద్ధిలో సాంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాల్సిన అవసరాన్ని ఏపీ సీఎం చంద్రబాబు తెలియజేశారు.

తిరుమల ఆధ్యాత్మికం, పవిత్రత, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించి ముందుచూపుతో భక్తులకు సౌకర్యాలు, వసతిని మెరుగుపర్చాలని ఆయన పిలుపునిచ్చారు.విజన్ డాక్యుమెంట్-2047 లక్ష్యాలుఆధునిక పట్టణ ప్రణాళిక నిబంధనలను అనుసరిస్తూ తిరుమల పవిత్రతను పెంపొందించేందుకు శాశ్వతమైన వ్యూహాలను అమలు చేయడం. ఉత్తమమైన ప్రణాళికలు, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ బాధ్యతలకు ప్రాధాన్యత ఇవ్వడం. ప్రపంచవ్యాప్తంగా తిరుమలను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు టీటీడీ ప్రయత్నిస్తుంది.

కన్సల్టెంట్ల నుండి ప్రతిపాదనలకు ఆహ్వానం

తిరుమల విజన్ 2047 లక్ష్యాలను చేరుకునేందుకు, పట్టణ ప్రణాళిక, ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ నిర్వహణపై ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఏజెన్సీల నుండి ప్రతిపాదనలను టీటీడీ ఆహ్వానిస్తోంది. ఇప్పటికే తిరుమల పట్టణ ప్రణాళికపై ప్రత్యేక దృష్టి



పెట్టడం జరిగింది.?తిరుమల అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేయడం.ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరించడం. తిరుమలలోని పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి భవిష్య వ్యూహాలను రూపొందించడం.వివరణాత్మక నివేదికలు(%ఞూ=%)లు ప్రాముఖ్యత కలిగిన మౌలిక సదుపాయాలపై కార్యాచరణ ప్రణాళికలను తయారు చేయడం.ప్రతిపాదనలకు గడువుమూడు వారాల్లోగా ఆసక్తి గల ఏజెన్సీల నుండి తమ ప్రతిపాదనలను సమర్పించాల్సిందిగా కోరడమైనది.

ఇలాంటి భారీస్థాయి పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఏజెన్సీలకు ముందస్తు అనుభవం తప్పనిసరి.ప్రణాళిక లక్ష్యాలువారసత్వ పరిరక్షణ, పర్యావరణ నిర్వహణ, ఆధునిక పట్టణ ప్రణాళికలను మిళితం చేసే ఒక బృహత్తర భవిష్య ప్రణాళికలను రూపొందించడం. తిరుమలలో రాబోవు తరాల్లో మరింతగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక పవిత్రతను కాపాడటమే ప్రణాళిక లక్ష్యం.

## అమిత్ షా వ్యాఖ్యలు.. కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 19: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ గురువారం కీలక నిర్ణయం తీసుకుంది. అమిత్ షాకు వ్యతిరేకంగా రాజ్యసభలో ప్రివిలేజ్ మోషన్ ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. రూల్ 188 కింద దీనిని రాజ్యసభలో ప్రవేశపెట్టాలని నోటీసు ఇచ్చినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు, ఎంపీ మల్లిఖార్జున్ కర్గే వెల్లడించారు. అయితే ఇదే అంశంపై అమిత్ షాకు వ్యతిరేకంగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ డెబ్రిక్ ఒబెరాయి బుధవారం ఇదే ప్రివిలేజ్ మోషన్ పై సభలో నోటిసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అమిత్ షా కించపరిచడంతోపాటు ప్రతిపక్షాలను తక్కువ చేసే విధంగా వ్యవహరించారని ఈ నోటీసుల్లో ఆరోపించారు.మరోవైపు అంబేద్కర్ ను అవమానించిన నేపథ్యంలో కేంద్ర మంత్రి పదవికి అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయడంతోపాటు ప్రజలకు క్షమాపణలు చెప్పాలంటూ విపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో గురువారం అంబేద్కర్ విగ్రహం నుంచి పార్లమెంట్ మకర్ ద్వార్ వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన బాట పట్టారు. అందుకు ప్రతిగా బీజేపీ ఎంపీలు సైతం నిరసన చేపట్టారు.దీంతో అధికార , విపక్ష పార్టీల ఎంపీలు హెూరాహెూరీగా నినాదాలు చేశారు. ఆ తర్వాత పార్లమెంట్ లోకి ప్రవేశించేందుకు రాహుల్ గాంధీ ప్రయత్నించారు. అయితే ఆయనను బీజేపీ

## మద్యం తాగి గొడవపడిన కేసులో ముద్దాయి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు



**నంద్యాల క్రైం, డిసెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా పరిధిలోని ఆత్మకూర్ మండలంలోని ఇందిరేశ్వరం గ్రామం షేక్.నషిమున్ ఫిర్యాది మేరకుముద్దాయి షేక్ షఫీని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈనెల 16న రాత్రి చిన్న తిరుమలయ్య పొలంలో గొర్రెలను మేపి రాత్రి పూట అక్కడే అపుకుంటారు. షేక్ షఫీ, పెద్ద తిరుమలయ్య కొడుకైన రాజ్ కుమార్, అర్షత్ వలి అందరూ కలిసి చలిమంట వేసుకుని మాట్లాడుకుంటూ ఉండగా, షేక్ షఫీ, అర్షత్ వలి ఇద్దరు కూడా మద్యం తాగి, అర్షత్ వలి, షేక్ షఫీతో ఎందుకు మా గొర్రెల నుండి వేరుపడి మీ గొర్రెలను మేపుకుంటున్నావని అడుగగా, ఆ విషయములో వారిద్దరికీ మాటా మాటా పెరిగి ఇద్దరు గొడవ పడి, అసమయములో ఆర్షత్ వలి కోపముతో అక్కడ చలి మంటలో ఉన్న అగ్గితో ఉన్న కట్టే తీసుకుని షేక్ షఫీ వీపుపై కొట్టగా, షేక్ షఫీ కూడా ఆవేశములో అక్కడే ఉన్న గొడ్డలితో అర్షత్ వలి తలపై కొట్టగా, అతని తలకు రక్తపు గాయాలు అయ్యి కేకలు వేస్తూ క్రింద పడిపోగా షేక్ షఫీ అక్కడి నుండి పారిపోయాడు. వెంటనే చుట్టూపక్కల ఉన్న పెద్ద తిరుమలయ్య వాళ్ళు అర్షత్ వలిని ఆటోలో ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా, అక్కడ డాక్టర్ పరీక్షించి ఆసుపత్రికి తీసుకొని వచ్చేలోపే అర్షత్ వలి చనిపోయాడని నిర్ధారించారు. ఈ సంఘటనకు సంబందించి, చనిపోయిన అర్షత్ వలి భార్య అయిన షేక్. నసిమూన్ ఫిర్యాదు మేరకు ఈనెల17న ఆత్మకూర్ ఇన్స్పెక్టర్ డి.రాము కేసు నమోదు చేయడమైనది. సదరు కేసుకు సంబందించి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆత్మకూర్ డి.ఎస్. పి రామాంజి నాయక్ సూచనల మేరకు, ముద్దాయి షేక్ షఫీని ఈనెల 18న పంచాయితీదారుల సమక్షములో ఆత్మకూర్ సి.ఐ డి.రాము అరెస్టు చేసి గురువారం రిమాండుకు తరలించారు. ఈ కేసు నందు ఎస్సై నారాయణరెడ్డి, హుస్సేన్ భాష ,ఏఎస్ఐ శంకర్ రెడ్డి ,సంజీవుడు, కానిస్టేబుల్స్ లక్ష్మణరావు, మౌలాలి , మదర్ సాహెబ్, రవి ,శివరాం, రాజశేఖర్ ,స్వర్ణలను డీఎస్పీ అభినందించారు.

## నెల్లూరు టెలికాం అడ్వైజరీ కమిటీకి కేంద్రం ఆమోదం

నెల్లూరు జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సిందియా ఉత్తర్వులు జారీ చేశారు. టెలికాం అడ్వైజరీ కమిటీకి ఎంపీ వేమిరెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలానికి చెందిన కటారి రమణయ్య, కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలేనికి చెందిన గుర్రం మాల్యాద్రి, నెల్లూరు రూరల్ శ్రీహరి నగర్‌కు చెందిన బొప్పూరు ప్రసాద్, కావలి నియోజకవర్గానికి చెందిన కుట్టుబోయిన బ్రహ్మానందం, నెల్లూరు సిటీకి చెందిన ఏటూరి రమేష్ బాబు, కోవూరు నియోజకవర్గం ఇందుకూరుపేటకు చెందిన ముంగర గోపాల్, ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలానికి చెందిన తాటికొండ అనూష, నెల్లూరు రూరల్‌కు చెందిన వేదనపర్తి సురేంద్ర రెడ్డి ఎంపికయ్యారు.

# ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలి

**ఈ మూడు నెలలు ఉపాధ్యాయులకు మెడికల్ ఎమర్జెన్సీ అయితే తప్ప దీర్ఘకాలిక సెలవులు మంజూరు చేయకూడదు**
**డిప్యూటీ డిఈఓలు, ఎం ఈ వో లు ప్రతి పాఠశాలకు వెళ్లి పర్యవేక్షణ చేయాలి**
**15 రోజుల్లోపు వర్చువల్ తరగతుల ద్వారా విద్యార్థులకు బోధన**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




**కర్నూలు, డిసెంబరు, 19 :**

ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణతా శాతం పెంపుపై ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్లు, సాంఘిక సంక్షేమ, బిసి సంక్షేమ వసతి గృహాల వార్డెన్స్ తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమీక్షలో భాగంగా గత సంవత్సరం తక్కువ పర్సంటేజ్ వచ్చిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎం ఈ వో లతో మాట్లాడారు.. గత సంవత్సరం ఎందుకు తక్కువ పర్సంటేజ్ వచ్చింది, ఈ ఏడాది పాస్ పర్సంటేజ్ పెంపుకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు అని కలెక్టర్ లోతుగా సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మూడు నెలలు పదవ తరగతి పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు ఉపాధ్యాయులకు మెడికల్ ఎమర్జెన్సీ, జెన్యూన్ రీజెన్ ఉంటే తప్ప దీర్ఘకాలిక సెలవులు మంజూరు చేయకూడదని కలెక్టర్ హెడ్ మాస్టర్ లను ఆదేశించారు.. వ్యక్తిగత,ప్రైవేట్ అఫైర్స్ మీద సెలవు మంజూరు చేసి ఉంటే వారి సెలవులు రద్దు చేసి వెనక్కి పిలిపించాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు..కొంతమంది విద్యార్థుల భవిష్యత్తు ఈ పరీక్షల మీద ఆధారపడి ఉందని ఉపాధ్యాయులు గుర్తు పెట్టుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు..

పదవ తరగతి విద్యార్థులు ఏ సబ్జెక్టులోనూ ఫెయిల్ కాకూడదని ఆ మేరకు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి ఉపాధ్యాయునికి రెస్పాన్సిబిలిటీ ని ఫిక్స్ చేయాలన్నారు..హెడ్ మాస్టర్ తో పాటు ఏ సబ్జెక్టు లో ఫెయిల్ అయితే ఆ టీచర్ కూడా బాధ్యత తీసుకోవాలన్నారు.. ప్రతి విద్యార్థి మీద ఫోకస్ ఉండాలన్నారు.. ప్రధానంగా బి, సి గ్రేడ్ విద్యార్థుల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు.వసతి గృహాల్లో వార్డెన్స్ కూడా పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ముఖ్యంగా విద్యార్థి ఏమి చదివితే పరీక్షలో పాస్ అవ్వగలడు అనే అనే అంశం మీద దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు..ఆ మేరకు పరీక్షల్లో వస్తాయి అనుకునే ముఖ్యమైన ప్రశ్నలు తయారు చేసి వాటిని నేర్పించి, వాటిపై తరచు పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. అలా తరచు విద్యార్థి పరీక్షలు రాయడం వల్ల సబ్జెక్టు లో పట్టు వచ్చే అవకాశం తో పాటు పరీక్షలంటే భయం తొలగిపోతుందని కలెక్టర్ సూచించారు. నేడు సాంకేతికత అందుబాటులో ఉన్న నేపథ్యంలో యూట్యూబ్ ద్వారా కూడా పాఠాలు కూడా వారికి బోధించేలా చూడాలన్నారు. ఇప్పటికే మెటీరియల్ నోట్స్ ఇచ్చామని అవసరమైతే స్పెషల్ మెటీరియల్ కూడా తయారు చేసి విద్యార్థులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు.

డిప్యూటీ డిఈఓలు, ఎంఈఓలు వారి మండలాల పరిధిలోని అన్ని పాఠశాలలకు వెళ్లి ఈ అంశంపై పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.. లోపాలు ఏమైనా ఉంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు..

పాఠశాలల్లో సిలబస్ పూర్తి అయింది కాబట్టి ఈ మూడు నెలలు పూర్తిగా పరీక్షలకు విద్యార్థులను పూర్తిగా సన్నద్ధం చేయాలన్నారు. వలసలు వెళ్లే గ్రామాల్లో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు.. ఈ మూడు నెలలు పాఠశాలలకు రాకపోతే ఫెయిల్ అవుతారని తల్లిదండ్రులకు చెప్పేలా, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని డీఈవో ను ఆదేశించారు. వలసలు వెళ్లే అన్ని ప్రాంతాల్లోనూ ఈ విధమైన సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కర్ణాటక సరిహద్దు గ్రామాల్లో కన్నడ భాష ఎక్కువగా మాట్లాడతారని కొంతమంది ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, ఏ మీడియంలో నైనా పరీక్షలు వ్రాసే అవకాశం ఉందని, ఆ మేరకు పరీక్షలు రాసేలా వారిని సన్నద్ధం చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన టీచర్స్ బెస్ట్ ప్రాక్టీసెస్ కూడా రికార్డ్ చేస్తామని కలెక్టర్ తెలిపారు ..

15 రోజుల్లోపు వర్చువల్ తరగతుల ద్వారా విద్యార్థులకు బోధన చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యా వాలంటీర్లకు నియామకానికి సంబంధించి కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు..

2023-24వ సంవత్సరంలో 50శాతం తక్కువ పురోగతి సాధించిన హొళగుంద, కౌతాళం, తుగ్గలి, చిప్పగిరి, హాలహర్వి, మంత్రాలయం, నందవరం, సి.బెలగల్, వెల్దుర్తి మండలాల ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులు,ప్రైవేటు

# సుపరిపాలన వారోత్సవాల సందర్భంగా అన్ని మండలాల్లో ఫిర్యాదుల స్వీకరణకు స్పెషల్ డెస్క్ ల ఏర్పాటు

## ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు చేరువ చేయడమే సుపరిపాలన వారోత్సవాల ముఖ్య ఉద్దేశం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు,డిసెంబర్ 19:సుపరిపాలన వారోత్సవాలు- గ్రామాల వైపు పరిపాలన కార్యక్రమంలో భాగంగా అన్ని మండలాల్లో ఫిర్యాదుల స్వీకరణకు స్పెషల్ డెస్క్ ల ఏర్పాటు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 24 వ తేదీ వరకు గుడ్ గవర్నెన్స్ వీక్ - గ్రామాల వైపు పరిపాలన (ప్రశాసన్ గావోం కి ఓర్)ను నిర్వహించనున్న సందర్భంగా గురువారం నుండి జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభమైందని కలెక్టర్ పేర్కొన్నారు..

ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు చేరువ చేయడమే సుపరిపాలన వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని కలెక్టర్ పేర్కొన్నారు.. ఇందులో భాగంగా కలెక్టరేట్ లో, అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో, ఎంపిడిఓ

# గత రెవెన్యూ సదస్సులో ఇచ్చిన వినతులకు పరిష్కారం ఏది?





## రెవెన్యూ సదస్సులో అధికారుల ప్రశ్నించిన రైతులు

**బండి ఆత్మకూరు, డిసెంబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):-**

ఇటీవల బండి ఆత్మకూర్ మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి 15 రోజుల్లోగా సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారనీ కానీ వాటికి పరిష్కారం చూపకుండా మళ్లీ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ఏంటని పరమటూరు గ్రామ రైతులు రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. రీసర్వే లో తలెత్తిన భూ సమస్యల పరిష్కారం కోసం నెల రోజుల్లోనే రెండో విడత రెవెన్యూ సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పద్మావతి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వినతి పత్రాలు అందజేయాలని ఆమె కోరారు. ఈ క్రమంలో పలువురు రైతులు కలగజేసుకుని రెవెన్యూ సదస్సులో ఇచ్చిన వినతులకు ఎలాంటి పరిష్కారం చూపడం లేదని వాపోయారు. సమస్యలు పరిష్కరించలేని రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ఎందుకని రైతులు అధికారులను సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికీ జాయింట్ ఎల్పీ నెంబర్లు, ఆన్లైన్ నమోదు, విస్తీర్ణంలో వ్యత్యాసాలు వంటి ఎన్నో సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు తహసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. విస్తీర్ణంలో తేడాలు ఉన్న రైతులు కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్న పరిష్కారం కావడం లేదని వాపోయారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ఇలాంటి సమస్యలు మళ్లీమళ్లీ పునరావృత్తం కాకుండా ఉండేందుకే రెండో విడత రెవెన్యూ సదస్సు

# ఇమామ్ లు,మౌజన్లకు గౌరవ వేతనంకొనసాగింపు

### -మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

అమరావతి డిసెంబర్ 19:

రాష్ట్రంలోని రూ. 5000 ఆదాయం లేని మస్జీద్ ల ఇమాములు, మౌజన్ లకు గౌరవ వేతనాన్ని కొనసాగిస్తూ జీవో నెంబర్. 131 ను గురువారం జారీ చేసిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఇమామ్ ల గౌరవ వేతనాన్ని రూ. 10000, మౌజన్ల గౌరవ వేతనాన్ని రూ. 5000 ప్రకారం కొనసాగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. రాష్ట్రంలోని 5 వేల మస్జీద్ లకు ప్రభుత్వం కల్పించే గౌరవ వేతనం కొనసాగింపు అందుతుందని మంత్రి తెలిపారు. గౌరవ వేతనం కొనసాగింపు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 5000 ఆదాయం లేని మస్జిద్ ల ఇమాములు మౌజన్ లకు గౌరవ వేతనం కొనసాగించడానికి సంవత్సరానికి రూ.90 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతతో ముందుకు సాగుతున్నదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమం కు అడుగడుగునా విఘాతం కల్పించి, మైనారిటీ సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు ఏర్పాటులో కూడా గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ఏర్పడిన గందరగోళాన్ని, పరిపాలన శూన్యతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి



సారించి నియమ నిబంధనలకు అనుగుణంగా పటిష్టమైన వక్ఫ్ బోర్డు ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు, అన్యాక్రాంతమైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో, ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు చేస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు.

### కోర్టు ల పనితీరుపై సమీక్ష

రాష్ట్రంలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరుపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష చేశారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని తన పేషీ లో న్యాయశాఖ కార్యదర్శి జి ప్రతిభా దేవి, ముఖ్య అధికార బృందంతో మంత్రి కూలంకషంగా చర్చించారు.

# ఒంటరి ఏనుగు హల్చల్



పలమనేరు, బ్యూరో (రాయలసీమ )

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గ పరిధిలో గత వారం రోజులుగా ఒంటరి ఏనుగు రైతులకు కునుకులేకుండా చేస్తోంది. గత రాత్రి గంటవూరు జాతీయ రహదారి ప్రక్కన ఉన్న వడ్ల గోడౌను వద్ద హల్చల్ చేసింది. ఆ ఏనుగు గత వారం రోజుల నుంచి మొగిలి, గౌరీశంకరపురం, మొగలివారిపల్లి, టేకుమంద మామిడికుంట గ్రామాల్లో రైతులను ముప్పుతిప్పలు పెడుతోంది. ఆ ఏనుగును అడవుల్లోకి తరమడానికి ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి.

ఆ ఏనుగు విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు అంటున్నారు. కానీ ఏ క్షణంలో ఆ ఏనుగు ఏం చేస్తుందో అని గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇళ్లపై, పంట పొలాలపై దాడులను చేస్తున్న ఏనుగుల నుంచి రక్షణ కల్పించాలని రైతులు కోరుతున్నారు.

## రెవెన్యూ సదస్సులో

# భూ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

–జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

పాపిలి/నంద్యాల డిసెంబర్ 19, రిపబ్లిక్ న్యూస్ : లిభూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం ప్యాపిలి మండలంలోని బూరుగుల గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కార నిమిత్తం జిల్లాలోని 30 మండలాల్లోని 449 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్నామన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దాదాపు 250 దరఖాస్తులు వస్తున్నాయని అందులో 75 శాతం భూ సమస్యలే ఉన్నాయన్నారు. రెవిన్యూ అధికారుల బృందమే గ్రామాలకు వెళ్లి భూ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందన్నారు. ప్రధానంగా నా పేరు ఆన్లైన్ లో లేదని, వారసత్వంగా సంక్రమించిన భూముల్లో తగాదాలు, కొనుగోలు చేసిన భూములు ఆక్రమణకు గురయ్యాయని, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వలేదని తదితర అంశాలపై అధికంగా దరఖాస్తులు వస్తున్నాయన్నారు. వారసత్వంగా వచ్చిన భూములు సక్రమ భాగ పంపిణీ చేసుకోకపోవడం వల్ల కుటుంబ సమస్యలు తలెత్తి భూ సమస్యల పరిష్కార నిమిత్తం రెవెన్యూ శాఖకు దరఖాస్తులు ఇస్తున్నారన్నారు. స్థిరాస్తుల భాగంలో అందరికీ సమానహక్కు కోర్టు కల్పించినప్పటికీ అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములకు



సక్రమ భాగ పంపిణీ సమస్యలు జిల్లాలో అధికంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.ఏ సర్వే నంబర్, ఏ సబ్ డివిజన్, ఎంత విస్తీర్ణ గల భూములు సంబంధిత వ్యక్తుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేసుకుంటే భవిష్యత్ తరాలకు భూసమస్యలు తలెత్తవని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో 17 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని ఏ జిల్లాలో లేని విధంగా నంద్యాల జిల్లాలో ఐదు లక్షల ఎకరాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ప్రభుత్వ భూముల్లో డి పట్టాలు ఇచ్చినప్పటికీ పంటలు వేసుకోక



వలసలు వెళ్లడం, కాగితాలపై విక్రయాలు జరపడం వల్ల ఆక్రమణకు గురయ్యే అవకాశం ఉందన్నారు. మన ఆస్తిని మనమే కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లాలో 447 గ్రామాలకు గాను 251 గ్రామాల్లో రీ సర్వే నిర్వహిస్తే 14 వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. వెబ్ ల్యాండ్ లో దాదాపు 25 వేల జాయింట్ ఎల్ పి ఎంలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. నంద్యాల పట్టం సరిహద్దు ప్రాంతాల్లో భూములకు ధరలు అధికంగా ఉండడం వల్ల భూ అక్రమణలు, ల్యాండ్ గ్రాబింగ్ జరుగుతుందన్నారు. ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల ద్వారా కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డోన్ ఆర్డిఓ నరసింహులు, మండల తాసిల్దార్ భారతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్యాపిలి మండలంలోని బోయవాని పల్లె గ్రామంలోని వాల్మీకి గుహలను కలెక్టర్ సందర్శించారు.